


# మీ చీకటి పాలన మాకొద్దు

ఉమ్మడి పాలనలో రైతులు అరిగోస పడ్డారు. సరిపడా కరెంట్ లేక, అస్తవ్యస్తమైన భూ రికార్డులతో ఆగమయ్యారు. పాసుబుక్కుల్లో భూములు తారుమారు కావడంతో తహసీల్ ఆఫీసుల చుట్టూ తిరిగితిరిగి వేసారిపోయారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం 24 గంటల ఫ్రీ కరెంట్ ఇస్తున్నది. భూముల భద్రతకు పటిష్టమైన ధరణి పోర్టల్ తెచ్చింది. అనేక మాడ్యూళ్ల ద్వారా రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ తదితర ప్రక్రియలను సులభతరం చేసింది. అయితే అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ నాయకులు ఎవుసానికి 3 గంటల కరెంట్ సాలనీ, ధరణిని బంగాళఖాతంలో కలుపుతమని ఆగం చేస్తున్నారు. వారి విధానాలను తెలంగాణ రైతులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. మమ్మల్ని పరేషాన్ చేస్తున్న కాంగ్రెస్సోళ్లకు బుద్ధి చెబుతమని ముక్తకంఠంతో తేల్చిచెబుతున్నారు. కాంగ్రెస్ నాయకుల తీరుపై నిర్మోహమాటంగా తమ అభిప్రాయాలను వ్యక్తంచేస్తున్నారు.

## మమ్మల్ని ముంచాలని చూస్తున్నరు..

ఈ కాంగ్రెస్, బీజేపోళ్లకు రైతులకు మంచి చేయాలని ఆలోచన ఎప్పటికీ రాదా ఇగ. ఎప్పుడు చూసినా మమ్మల్ని ముంచాలనే ఆలోచనలతోనే మట్లాడుతున్నరు. రేవంత్‌రెడ్డి రైతుల దగ్గరికి వచ్చి ఇక్కడి పరిస్థితులను చూసి మాట్లాడాలె. ఏది తెలువకుంటనే వ్యవసాయానికి 3 గంటల కరెంటు చాలు అని చెప్పి పరువు తీసుకుంటున్నడు. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకుంటే ఆ పవర్‌కు ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతయన్న సోయిలేదు. 10 హెచ్‌పీ అనేది పెద్ద పెద్ద ఫ్యాక్టరీలకు పెడుతరు. వ్యవసాయానికి 3 హెచ్‌పీ మోటర్ సరిపోతది. రైతుల గురించి ఆలోచన చేసేది కేసీఆర్ ఒక్కరే.

**- సామంతుల శ్రీనివాస్, రైతు (గంగాధర)**



## నాటి కష్టాలు అన్నీ ఇన్నీగావు



రైతుల కష్టాలను అర్థంజేసుకొని సీఎం కేసీఆర్ తీసుకచ్చిన ధరణితోని రూపాయి ఖర్చు లేకుంట పట్టాదారు పాస్ బుక్ చేతికత్తంది. ధరణి లేనప్పుడు రైతులంబడ్డ కష్టాలు అంతాఇంతగాదు. తాతల నాడు ఉన్న భూమి తండ్రుల నాడు కనవడది.. తండ్రుల నాడు ఉన్న భూమి కొడుకుల నాడు కనవడది. పట్వారీల చేతివాటంతోని రాత్రికి రాత్రే భూములు అక్కడే ఉన్నా పేర్లు మాత్రం మారేది. భూముల కోసం పంచాయితీలు వెట్టుకొని దండుగల పాలు అయ్యేది. మధ్యవర్తులు లాభపడేది.. రైతులు నష్టపోయేది. భూమిని నమ్ముకొని బతుకుతున్న రైతులకు ధరణి బ్యాంక్‌ల లాకర్ లెక్క. మనం వేలుముద్ర ఏస్తెనే మళ్లొకలు అమ్ముడా..కొనుడా జరుగుతది అప్ప ఎట్లాంటి అక్రమాలకు ఆస్కారం లేదు. ధరణి పోర్టల్‌తోని అరగంటలోనే భూమి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.15 రోజులల్లనే పట్టాబుక్ ఇంటికి అత్తంది. రైతులకు ఇంతకన్నా ఏంగావాలె. మోకాళ్లల్ల మెదడున్న కాంగ్రెస్ నాయకులకు ఈ విషయాలు ఏం అర్థమయితయి. రైతులు భూమాత పోర్టల్‌ను వ్యతిరేకిస్తన్రు. ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పాలి.

**-చెక్కబండి శ్రీనివాస్‌రెడ్డి, రైతు, రెడ్డిపల్లి (వీణవంక)**



## కాంగ్రెస్‌కు బుద్ధి చెప్తాం

అసలు వ్యవసాయరంగంపై కాంగ్రెస్ నాయకులకు అవగాహన లేదు. ఎందుకంటే రైతులకు కేవలం మూడు గంటల కరెంట్ ఇస్తే చాలు అనడమే ఇందుకు నిదర్శనం. వరిపంట సాగుకు ఎక్కువ నీరు అవసరం ఉంటది. నాటు వేసిన సమయం నుంచి కోతల వరకు నీళ్లు పెట్టాలి. ఇలాంటప్పుడు మూడు గంటల కరెంట్ ఎలా సరిపోతుందో వారే చెప్పాలి. రైతులకు ప్రోత్సాహకాలు, మరిన్ని పథకాలను అమలు చేయాల్సింది పోయి ఉన్న వాటికే కోతలు పెడుతామంటున్నరు. సాగుకు 24 గంటల కరెంట్ ఉండాల్సిందే. అలా కాదన్న వారికి తగిన బుద్ధి చెప్తాం.

**- మహేశ్, కొత్తపల్లి**

## 10 హెచ్‌పీ మోటర్లు ఎవరు కొనిస్తరు?

రైతులు 10 హెచ్‌పీ మోటర్లు వాడితే ఎకరం గంటలో పారించవచ్చని అంటున్రు. కానీ, ఆ మోటర్ ఎవరు కొనిస్తరు.. దానికి పైపులు ఎవరిస్తరు.. వాటికోసం ట్రాన్స్‌ఫార్మర్లు ఎప్పుడు మారుస్తరు.. లైన్లు ఎప్పుడు వేస్తరు.. ఇవన్నీ కావాలంటే ఖర్చు ఎంతైతది.. ఎన్నేండ్లయితది. ఇవేమీ ఆలోచించకుండా 10 హెచ్‌పీ మోటర్ వాడితే సరిపోతది అని అంత తెలివితక్కువగా ఎట్లా మాట్లాడితే ఎట్ల? అట్ల మాట్లాడేటోళ్లకు అసలు వాళ్లకు ఎద్దెరుకనా.. ఎవుసం ఎరుకనా..? కాంగ్రెస్‌కు ఓటేస్తే కచ్చితంగా కరెంట్ కష్టాలు తప్పవు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇప్పుడు 24 గంటల పాటు కరెంటిస్తున్నది. సరిపడా నీళ్లున్నయ్.. రైతులకు ఎలాంటి ఇబ్బందీ లేదు. రైతులకు మూడు గంటల కరెటు సరిపోతుందని చెబుతున్న రేవంత్‌రెడ్డి ఎవుసం చేస్తే సరిపోతదో.. సరిపోదో తెలిసేది. వాళ్ల విధానాలు చూస్తుంటే పాత రోజులను తీసుకువచ్చేటట్టున్నరు. అందుకే రైతులంతా కాంగ్రెస్ అంటేనే మండిపడుతున్నరు. వాళ్ల పార్టీ వచ్చేది లేదు.. సచ్చేది లేదు.. ఎట్టి పరిస్థితిలో రానివ్వం.



**- ఎం సంపత్‌రెడ్డి, ఎలగందుల(కొత్తపల్లి)**

## కౌలు చట్టంతో కష్టాలే



తెలంగాణ సర్కారు చేపట్టిన సంస్కరణలతో అన్నదాతలకు రెవెన్యూ పరంగా ఎంతో మేలు జరిగింది. ధరణి పాసుపుస్తకంతో భద్రత ఏర్పడింది. భూముల క్రయవిక్రయాలతో పాటు ప్రభుత్వం నుంచి రైతులకు అందే రైతు బంధు, బీమా, ధాన్యం డబ్బులు నేరుగా బ్యాంకు ఖాతాకు చేరుతున్నాయి. కేవలం ధరణి ద్వారానే ఇది సాధ్యమైంది. భూములకు సంబంధించి ఏ రికార్డులు పొందాలన్నా గతంలో మాదిరిగా నెలల తరబడి ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ తిరిగే అవస్థ ఇప్పుడు లేనే లేదు. ఏ రికార్డు కావాలన్నా మీసేవ నుంచి క్షణాల్లో పొందడానికి వీలు ఏర్పడింది. ప్రతి వ్యవహారం పూర్తి పాదర్శకంగా సాగుతున్నది. కేవలం ఎన్నికల్లో లబ్ధి పొందడానికే కాంగ్రెస్ నాయకులు ధరణిని తీసేస్తామంటూ రైతాంగాన్ని అయోమయానికి గురిచేస్తున్నరు. కౌలు చట్టం తీసుకొస్తే మళ్లీ కష్టాలు పడాల్సి వస్తది. గతంలో పడ్డ బాధలు పునరావృతం చేయాలని చూస్తంది. రైతులను ఆగం చేసే కుట్ర చేస్తున్నది.

**- చంద్రపల్కల ఆంజయ్య, కొత్తపల్లి (ముకరంపుర)**

## రైతులు మట్టి బుక్కెటట్టు చేస్తన్రు

రేవంత్ రెడ్డి చెప్పినట్లు 3గంటల కరెంటు ఇస్తే రైతులకు ముప్పు తిప్పలు తప్పవు. ఇప్పుడున్న కరెంట్‌తోనే రైతులు ఏ ఇబ్బందీ లేకుండా ఉంటున్నరు. మునుపటి రోజులు మళ్లా వస్తే రైతులు మట్టి బుక్కాల్సిందే. కాంగ్రెసోళ్ల మాటలు నమ్మితే రైతులు రోడ్డున వడతరు. ఎవుసం గురించి తెలిసినోడెవ్వడూ మూడు గంటల కరెంటు చాలనడు. 5గంటల కరెంట్‌తో కర్ణాటక రైతులు పడుతున్న కష్టాలు కళ్ల ముందే కనబడుతున్నయ్. వాళ్లు ఇంకా ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్రు. రైతులు మంచిగా ఉండుడు కాంగ్రెసోళ్లకు సుతార ఇష్టం లేనట్టుంది. అసలు కాంగ్రెస్ అచ్చేది లేదు.. సచ్చేది లేదు. కరెంట్ మొదలు దేశంలనే ఎక్కడాలేని పథకాలతో రైతులకు ఆసరా అవుతున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని మళ్లా గెలపించుకుంటం. ఏ రందీ లేకుండా వ్యవసాయంజేసుకుందాం.



**-కానుగంటి శ్రీనివాస్, రైతు, కనుకులగిద్ద (హుజూరాబాద్)**



## కాంగ్రెస్‌ను దూరం పెట్టాలి

ధరణి రాకముందు రైతుల గోస గురించి చెబితే ఒడవది. ఒకప్పుడు బ్యాంకోళ్లు అప్పు కోసం పహాణీ అడిగేటోళ్లు. దాని గురించి రోజుల తరబడి తాసీల్ కార్యాలయం సుట్టూ తిరిఈ తిరిగి చెప్పులరిగేటియి. గిప్పుడు ధరణితో భూమి పత్రాల్లేకుండానే బ్యాంకోళ్లు అప్పు ఇస్తున్రు. ధరణి పోర్టల్ ఆన్‌లైన్‌లో చూసుకొని అప్పు మంజూరు చేస్తున్రు. ఒకవేళ పహాణీ అవసరముంటే మీ సేవ సెంటర్‌కు పోతే ఐదే నిమిషాల్లో అత్తున్నయ్. ధరిణి తీసేత్తమంటున్న కాంగ్రెసోళ్లకు రైతులు బుద్ధి చెప్పాలె. ధరణి ఉంటేనే ఎవుసం భూములు పదిలం. ఎందుకంటే ఒకరిపేరుమీద భూములు మరొకరి పేరు మీదకు భూయజమాని లేకుండా మార్చుడం ఆ బ్రహ్మతరం గూడా కాదు. గంత గట్టిగా కేసీఆర్ ధరణిని తయారు చేసిండు. నాటి గోస మళ్ల రాకుండా కాంగ్రెస్‌ను దూరం బెట్టాలి. రైతులకు మేలు జేసిన కేసీఆర్ సారుకు మద్దతు తెలుపాలె.

**-వైద్యుల మహేందర్ రెడ్డి, రైతు, పెద్దపాపయ్యపల్లి(హుజూరాబాద్)**

## మల్ల ఉత్త కథనే అయితది..

గిప్పుడు కరెంటు కొరకు ఎదురుసూడకుంట ఎవుసం చేసుకుంటన్నం. మల్ల మూడు గంటల కరెంటు, పెద్ద మోటర్లు అంటే ఉత్త కథనే అయితది. పెద్ద మోటర్లతోని ఎవుసం ఎట్ల చేసుకుంటం. నీళ్ల పునాసకు కట్టుడు సాధ్యం అయితద. పదెస్పర్ల మోటరకు రేటెంత అయితది. మల్ల దాని పైపులకు ఎట్ల నువ్వొత్తవ. రోజంత ఊరిన ఊట గంటరెండుగంటల్ల పీర్తది ఆ పెద్ద మోటరు. మిగిలిన పొలం ఎట్ల పారుతది. ఇంక ఎక్కువ కరెంటు ఇత్తం అనాలే కని, ఉన్న కరెంటు పీకేత్తం. ఇప్పుడు ఎవుసానికి ఎక్కువ కరెంటు ఐతంది అంటే ఆయనకు ఏవుసం గురించి తెలువదనిపిస్తంది. **-కీసర రాజయ్య, రైతు, పర్లపల్లి (తిమ్మాపూర్)**



## పాత పద్ధతి వస్తే పంచాయితీలే..

ధరణి ఎత్తివేసి పాత పద్ధతి తీసుకువస్తే గ్రామాల్లో పంచాయితీలు అవుతాయి. కొట్లాటలు, చంపుకోవడాలు ఉంటాయి. సీఎం కేసీఆర్ ఇవన్నీ చూసిండు.కాబట్టి రైతుల ఇబ్బందులు తీర్చేందుకు ధరణి పోర్టల్ తీసుకువచ్చిండు. ధరణి ఉంది కాబట్టే భూముల ధరలు పెరిగినప్పటికీ, ఎవరి భూమి వారి వద్ద భద్రంగా ఉంది. రికార్డులు మంచిగా ఉన్నాయి. వాటి ప్రకారమే మాకు రైతుబంధు వస్తుంది. ధరణి ఎత్తివేస్తే రైతుబంధు ఎట్ల వస్తది. రికార్డులు తారుమారై రోడ్డు మీద పంచాయతీ అవుతది. కాంగ్రెస్ వాళ్లు పాత పద్ధతి అంటున్నారు. పాత పద్ధతి అయితే రకరకాల ఇబ్బందులతో తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరగాలి. ఇప్పుడైతే ధరణి సాయంతో గంటలో రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నాం. ధరణి ఎత్తివేస్తే మళ్లీ భయంకరమైన రోజులు వస్తాయి. భూములు మాయం చేసి మాయగాళ్ల రాజ్యం వస్తుంది.



**- గునుకుల భాస్కర్ రెడ్డి, రైతు, గునుకుల పల్లె (చిగురుమామిడి)**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR AT : KARIMNAGAR**

ARB No. 97 of 2021

**Between:-**

**M/s. Margadarsi Chit Fund Private Limited.,** Ramagundam. ...Disputant

AND

**J. BHARATHI & Others** ...Opponents

NOTICE

To,

**O-2 A. SRAVANTHI,** W/o. VENUMADHAV, H.No. 7-1-661/2/1, Mankammathota, Karimnagar.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **11-12-2023** for your appearance. On that day you have to appear in person at 10-30 am before The Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-parte.

Sd/- **DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR KARIMNAGAR.**